

# చిదంబర రహస్యం

-పి. శారద

అది కొండకోనలలో నెలకొన్న చిన్న ప్రాజెక్టు ప్రాంతం. ఆ పరిసరాలలోని చెట్లమీద పక్షులు రెక్కలు ఆడించీ ఆడించీ అలిసిపోయి ఆకులచాటుకు చేరుకున్నాయి.

చెట్లు చేమల మధ్య ప్రశాంతంగా ఉన్న ప్రాజెక్టు ఇంజనీరు కార్యాలయంలో అంతటా హఠాత్తుగా శ్మశాన గాంభీర్యం ఆవరించింది.

కనీసం వారం రోజులు ముందుగా టూర్ ప్రోగ్రామ్ తెలియపరిచే చీఫ్ ఇంజనీరు ఈవేళ అతి రహస్యంగా హైదరాబాదునుండి ఇంత దూరంలో ఈ మారు మూలలో ఉన్న ఈ చిన్న ప్రాజెక్టు ఆఫీసుకు ఈ వేళ గాని వేళ వచ్చి గేటుముందు తన కారు నిలిపి, ఎవరి ఆహ్వానంకోసమూ ఎదురుచూడకుండా అమాంతం ఆఫీసులో చొరబడ్డాడు.

గేటుదగ్గిర ఎండలో మాడుతున్న బంట్రోతునుండి భవనం లోపల పట్టివేళ్ల తడికెల మధ్య గదిలో ఫేమ క్రింద కూర్చున్న ప్రాజెక్టు ఇంజనీరు వరకూ ఆశ్చర్యసంభ్రమాలతో నోళ్లు మూసుకుని చీఫ్ ఇంజనీరు అడుగులకు మడుగులు వేస్తూ నడుస్తున్నారు.

చీఫ్ ఇంజనీరు మాత్రం ఎర్రగీరలు దారిన కళ్లు ఆర్పకుండా, వీళ్ల నెవరినీ పలకరించకుండా, పల్లెత్తు మాట అనకుండా సరాసరి హెడ్‌క్లార్కు గదిలోకి వెళ్లాడు.

పాతరోజులలోని కొత్త పెళ్లికూతురులా తల వంచుకుని ఫైళ్లలో మునిగి ఉన్న హెడ్‌క్లార్కు చంద్రశేఖరరావు గమనించనే లేదు. చీఫ్ ఇంజనీరు తన చేతికర్రతో గచ్చుమీద టక్‌టక్‌మని మూడు సార్లు మోదిన తరవాతగాని, చంద్రశేఖరరావు బుర్ర పైకెత్తలేదు. తల ఎత్తి చూడటమే తడవుగా అతని తల తిరిగిపోయింది. కుర్చీ వెనక్కి నెట్టి అమాంతం లేచి నిలబడ్డాడు. ఆ హడావిడిలో కుర్చీకాస్తా పల్టీ కొట్టింది. అంత పెద్ద బల్లమీదనుండి ఫైళ్లు జారిపడ్డాయి. అయితే, అవి చీఫ్ ఇంజనీరు పాదాలమీద పడకుండా, ముందు మోకరిల్లినాయి.

ఇలాంటి ప్రాజెక్టు స్థలాల్లో ప్రబలిఉండే మన్యపు జ్వరం వచ్చినవాడిలా వణికిపోయాడు చంద్రశేఖరరావు. కళ్లు చీకట్లు కమ్ముకున్నాయి. ఒళ్లు తడిముద్ద అయింది. ఎదురుగా చీఫ్ ఇంజనీరు పళ్లు పటపటా కొరకడం మాత్రం వినిపించింది.

"నీ పాపం పండింది. ఇదిగో, దీనికి నీ సంజాయిషీ ఏమిటో చెప్పుకో!" అని కోటు జేబులోనుండి చిన్న కాగితాల కట్ట తీసి పెద్ద బల్లమీద కొట్టాడు చీఫ్ ఇంజనీరు.

చెమట దిగగారుతున్న చేతులతో కాగితాల కట్ట తీసుకుని మడత విప్పాడు చంద్రశేఖరరావు. చదవడం ప్రారంభించాడు. మధ్యమధ్య తన చెమటధారలతో కాగితాలు ఖరాబు కాకుండా జేబురుమాలుతో తుడిచాడు కాగితాలను. తన మొహమూ, చేతులూ మాత్రం తుడుచుకోలేదు. కాగితాలను తుడిచినకొద్దీ చెమట బిందువులు ధారాపాతంగా రాలుతున్నాయి. ఎలాగైతేనేం ఆ చిన్న కాగితాల కట్ట చదవటం ముగించాడు. నిగబట్టిన ఊపిరి వదిలాడు.

"రామరామ! నా కేమీ తెలియదు సార్!"

మాతితో వెడ్డనాని గొంతులోనే మాటలా పలికాడు చంద్రశేఖరరావు.

"అయ్! ఈ దొంగవేషాలు నా దగ్గిర పనికిరావు. చూడు, నిన్ను డిస్మిస్ చేసేస్తాను." నిప్పులు కురిపించాడు గుప్పున ఛీఫ్ ఇంజనీరు.

అప్పటికి అర్థమయింది ఛీఫ్ ఇంజనీరు వెనకాల నిలబడి ఉన్న ప్రాజెక్టు ఇంజనీరుకు.

"సార్! ఆ కాగితాలను ఒక్కసారి చూడనివ్వండి. వాటి కథా కమామీషూ నేను కనుక్కుంటాను. ఇందులో ఏదో కుట్ర ఉందని నాకు అనుమానంగా ఉంది" అంటూ హెడ్క్లార్కు చంద్రశేఖరరావు చేతిలోని కాగితాలను తీసుకున్నాడు ప్రాజెక్టు ఇంజనీరు.

మొదటి రెండు మూడు వాక్యాలు చదివాడు. ఇక చదవటం ఆపేసి కాగితాలు ముడిచేశాడు. సినిమాలో రేలంగి, రమణారెడ్డి ఇద్దరూ కలిసి నటించిన హాస్య సన్నివేశం చూచినవాడిలా పొట్ట చెక్కలయ్యేట్టు నవ్వాడు ప్రాజెక్టు ఇంజనీరు.

"ఏమి టా నికిలినవ్వు! బొత్తిగా?..." అని ఛీఫ్ ఇంజనీరు హెచ్చరించేవరకూ ప్రాజెక్టు ఇంజనీరుకు నవ్వు ఆగలేదు.

"సారీ, సార్! ఈ పిటీషన్ వట్టి బూటకం. చంద్రశేఖరరావును గురించి ఒక్క మాటలో చెప్పాలంటే అతను వట్టి కాసబియాంకా! పాలు తాగమంటే ఎలా తాగుతాడో, విషం మింగమన్నా అంతే ఆనందంతో పుచ్చుకుంటాడు. చంద్రశేఖరరావు లంచాలు తింటున్నాడంటే నేను కాదుకదా, అతని బద్ధ విరోధులు సయితం నమ్మరు. ఈ పిటీషన్ పెట్టిన కంట్రాక్టర్లు అందరికీ చంద్రశేఖరరావుమీద వళ్లుమాలిన కసి. అతని పేరు మసి చేయాలని పెట్టారు ఈ పిటీషను. నేను హైదరాబాదులో అసిస్టెంటు ఇంజనీరుగా ఉన్నప్పుడు చంద్రశేఖరరావు నా దగ్గిర పని చేశాడు. ఆ పరిచయం వల్లనే నేను ఈ ప్రాజెక్టులో పదవి పుచ్చుకోగానే అతన్ని ఈ ఆఫీసుకు పిలిపించుకున్నాను. అతను ఇక్కడికి వచ్చి రెండు నెలలు అయిందేమో! ఒంటరిగా ఉంటూ ఇరవైనాలుగు గంటలూ బిల్లులు చెక్ చేస్తుంటాడు. బిల్లులలో పెద్ద పెద్ద లోపాలను ఎన్నో శోధించి బయటపెట్టాడు. అందుకే పుట్టింది ఈ పిటీషను" అని చంద్రశేఖరరావు తరఫున వకాల్తా పుచ్చుకుని వాదించాడు ప్రాజెక్టు ఇంజనీరు.

---

**ఇది అడ్వర్టైజ్మెంటు యుగం! లౌడ్ స్పీకరు పెట్టి బాకా ఊదితే తప్ప పొద్దుటే అందరికీ కావలసిన పళ్ళపొడి కూడా అమ్ముడు పోదు. నీతికి, నిజాయితీకి కూడా పబ్లిసిటీ కావాలి- తెలిసిందా?**

---

పెళపెళా ఉరుములతో, మెరుపులతో తరుముకు వచ్చిన నల్లని మేఘం చల్లని వర్షాన్ని కురిపించి విచ్చిపోయినట్లుగా శాంతించాడు ఛీఫ్ ఇంజనీరు. చంద్రశేఖరరావు వంక జాలిగానూ, సంతృప్తిగానూ చూచి హైదరాబాదుకు తిరుగు ప్రయాణం కట్టాడు.

చంద్రశేఖరరావు ఈ ప్రాజెక్టు ఆఫీసుకు రాకపూర్వం పదేళ్లనుండి— అంటే ఉద్యోగంలో చేరినప్పటినుండి- జంట నగరాల్లో ఒంటరిగా తొమ్మిదేళ్లు, జతగా సుమారు ఒక ఏడాదీ పని చేశాడు.

ఆలస్యంగా పెళ్లి చేసుకున్నా మా మంచి మగువనే వెతుక్కున్నాడు. కాదు, ఎదురైంది— కాస్తో కూస్తో చదువుకున్న జయప్రద.

జయప్రద విసూత్నమైన ఉద్యోగం చేస్తున్నది. జంటనగరాల్లో అన్ని పేటల్లోనూ పెళ్లిళ్లకూ, పేరంటాలకూ పిలుపు లేకుండా వెళుతుంది. అయితే, అతిథులందరికంటె ఎక్కువగా ఆదరణ పొందుతుంది. అక్కడ అమ్మలక్క లందరిముందూ వానిషింగ్ క్రీము, కోల్డు క్రీము, స్కిన్ టానిక్కు, ఎస్ట్రింజెంట్ లోషన్, రూజ్ వగైరా అలంకారపు సామగ్రి ఎలా ఉపయోగించితే ఎక్కువ అందంగా ఉంటుందో నైనవైనాలుగా చూపించుతుంది. సౌందర్య పోషణను గురించి, ఫాషన్లను గురించి సందేహాలకు సమాధానాలు చెబుతుంది.

ఇలాంటి పిలవని పేరంటానికి ఒక రోజు ఒక సూపరింటెండింగ్ ఇంజనీరు ఇంటికి వచ్చింది, అప్పట్లో కుమారిగా ఉన్న జయప్రద. అక్కడ అందాలూ, అలంకారాలూ పాఠాలు చెబుతూంటే పొద్దు పోయింది. ఆ రోజు సాయంకాలం ప్రత్యేకించి ఆర్. టి. సి. బస్సుల మీద రాళ్లు రువ్వే ప్రజా ఉద్యమం పెల్లుబికింది. అందుచేత ఆరు గంటలకే ఆగిపోయినాయి సిటీ బస్సులు. సూపరింటెండింగు ఇంజనీరు సతీమణి ఎంతో నొచ్చుకుంది. జయప్రదను సురక్షితంగా ఇంటికి చేర్చే ఏర్పాటు చేయమని కోరింది.

అర్జంటు ఫైలుమీద సంతకం కోసం అప్పుడే వచ్చాడు చంద్రశేఖరరావు. 'సమయానికే వచ్చాడు ఆఫీసు జీపు తీసుకుని' అని సూపరింటెండింగు ఇంజనీరు సంతోషించి, చంద్రశేఖరరావును జయప్రదకు తోడు పంపాడు.

జీపులో పరిచయం జీవిత బంధానికి నాందీ ప్రస్తావన అయింది. కొద్ది రోజులు గడిచేసరికి వలపు తీగెలు పెరిగి పెద్దవై పెనవేసుకుపోయినవి.

జయప్రద ముందడుగు వేసి తండ్రి పద్మనాభం చెవిలో ఊదింది. "శుభం" అనిపించుకుంది.

పద్మనాభం ఘనాపాటీ గుమాస్తాగిరి చేసి ఇటీవలనే రిటైరు అయినాడు. జయప్రదకు ముందు, వెనక మరెవ్వరూ లేరు. ఆమె పుట్టిన కొద్ది రోజులకే తల్లి గతించింది. అప్పట్లో చాలీచాలని జీతంతో సతమతమౌతూన్న పద్మనాభం మళ్లీ పెళ్లి చేసుకోలేదు. జీవిత భాగస్వామి స్మృతిచిహ్నంగా జయప్రదను అల్లారుముద్దుగా పెంచాడు.


కూతురుకు ఒక రోజు గౌను తొడిగితే, మరొక రోజు పైజామా చూరీదర్లో దిగేసేవాడు. ఇంకొక రోజు కౌబాయ్ షర్టు, టోపీ తగిలించేవాడు.

ఒక సంవత్సరం దీపావళి పండుగనాడు తెల్లవారు ఝామున కూతురుకు తలంటిపోశాడు. కౌబాయ్ షర్టు తొడిగాడు. తుపాకీ చేతి కిచ్చాడు. 'టప్ టప్' మని తుపాకీబిళ్లలు పేలుస్తుంటే 'ఒరేయ్, జయుడూ! కాస్త ఆపరా' అని తల దిమ్మె తగులుతుందేమోననే భయంకొద్దీ ఎత్తుకున్నాడు. ఆ రోజునుండీ ఈవేళ ఏడు గజాల చీర నల్లాలుగు రకాల కట్టడం నేర్చి, నలుగురికీ నేర్పడంలో వాణ్యత పొందినా 'ఒరేయ్ జయుడూ' పిలుపు మాత్రం మారలేదు.



దీపసుందరి

—వివేకానందన్ (మద్రాసు)



వాత్సల్యం

— శ్రీ ఆర్యాదం (అమలాపురం)

ఆ ఇళ్ళ్ళిరాలో శాశ్వతంగా డబ్బాలు ఖాళీ అయిపోయి, బీరువాలో కాస్మెటిక్సు డబ్బాలు నిండేసరికి పద్మనాభం రిటైరైనాడు. ప్రభుత్వం ఇచ్చే ప్రావిడెంటు ఫండు, గ్రాట్యుయిటీ చేత బుచ్చుకున్నాడు. పెన్షనులో ఎంత భాగం అమ్ముడు పోతుందో అంతా వసూలుచేసి మూటా కట్టి ఉంచాడు. అందులో సగం వెచ్చించి ఒక చిన్న ఇల్లు కొన్నాడు. కాని, గృహప్రవేశం చేయలేదు. మిగతా సగం డబ్బుతో మూడు ముళ్ళూ వేయించి మరీ గృహప్రవేశం చేయాలని మోజుపడ్డాడు. కలిసివచ్చింది. కూతురునూ, అల్లుణ్ణీ ఇంట్లో పెట్టుకున్నాడు.

ఆడపిల్ల సొమ్ము తిని బుద్ధాన పోవడ మెందుకు, ఒంట్లో ఓపిక ఉన్నన్నాళ్ళూ నాలుగు రాళ్ళు సంపాదించి పేష్ణీళ్లకు చిన్నిళ్లు తోడు చెయ్యాలని ఎప్పుడూ తాపత్రయపడేవాడు పద్మనాభం. ఆయన కోరుకున్నట్టుగానే ఒక అవకాశం లభించింది. రాష్ట్రంలోని పి.డబ్ల్యు.డి. కంట్రాక్టర్లు రాజధానీనగరంలో స్థాపించిన సంఘం ఆఫీసులో. కంట్రాక్టర్ల ఇబ్బందులను మంత్రులకూ, ఇంజనీర్లకూ తెలియజేస్తూ, ఘాటుగా పిటీషన్లు పంపడం ఈ సంఘ కార్యకలాపాల్లో ముఖ్యాంశం. ఇలాంటి మతలబులు వ్రాయడానికి ఉద్యోగాలు విరమించిన భీష్మాచార్యుడు బాగా పనికివస్తాడని పద్మనాభాన్ని ఎన్నుకొన్నారు.

ఇల్లరికం కాబట్టే బ్రతికిపోయాడు చంద్రశేఖరరావు! అంటే, హైదరాబాదు మహాపట్నంలో అద్దెకొంప దొరకదని కాదు, అతని సంపాదన చాలదనీ కాదు. మరి బ్రతికిపోయాడని ఎందు కనుకోవలసి వచ్చిందంటే జయప్రదముందు ఈ కాపదియాంకా వేరే ఇంట్లో అయితే అల్యూమినియమ్ పై సొకుగూడా దళామడి కాలేదు.

జయప్రద ఈ మధ్య ముప్పాళ రంగనాయకమ్మగారి నవల మూడుసార్లు చదివేసిందేమో, 'ఓయి,శంద్రుడూ!' అని పిలవడం మొదలెట్టింది అంతలావు హెడ్ క్లార్కునూ.

"ఏమిట్రా, జయుడూ! నువ్వు మరీ చిన్నపిల్లవై పోతున్నావ్!" అని పాపతో పూదారా ముసలాయన అద్దు తాబట్టి, ఏ రోజైనా ఆ కార్లో అయితున్న విలదొక్కుకో గలుగుతున్నాడు చంద్రశేఖరరావు. పిడుగుల్లా వేసిన మరుమాటమంది ఇంట్లోనుండి బయటకు అడుగు పెట్టాలంటే ముందుగా శ్రీమతి పర్మిషను తీసుకుని మరీ కాలు కదపాలి చంద్రశేఖరరావు.

ఆఫీసుకు పోయేటప్పుడు టిఫిన్ బాక్సు, చిల్లర డబ్బులు చేతి కందించుతుంది జయప్రద. తమా ఇంట్లో బాక్సు చేత బుచ్చుకుని శుభకార్యాలకు వెళితే వెళుతుంది. లేకుంటే ఇంట్లో కూర్చుని సౌందర్య సాహిత్యం పఠిస్తుంది. ఇంటికి రాగానే చిల్లర డబ్బులకు లెక్క చెప్పాలి చంద్రశేఖరరావు. అంతేకాదు, అసలు ఇంటికి రాగానే బట్టలు మార్చుకొనక ముందుగదిలో నిలబడాలి. జయప్రద అతన్ని నఖశిఖపర్యంతం పరీక్ష చెయ్యాలి, ఎక్కడైనా కాటిక మరకలుగాని, లిప్‌స్టిక్ ముద్రలుగాని ఉన్నాయేమోనని. అనురాధనృత్యవేళ ఒకరోజ ముద్రలు ఉన్నా కనిపించవేమోనని అనుమానంకొద్దీ అతని పెదిమలను గట్టిగా తడివేసి చూస్తుంది.

ఇలా కొద్ది రోజులు గడిచేసరికి వచ్చి పడ్డది ప్రాజెక్టు ఆఫీసుకు ట్రాన్స్‌ఫరు.

"వెళ్లిరా, బాబూ! ముద్దొచ్చిరా! ఆ పచ్చని దేవాలయంలో నువ్వొక మహాభక్తుడవుగా రాణించుతావు. చుట్టూ అడివిలో చిరుతపులులూ, ఎలుగ్గొడ్లూ, జలపాతాల్లో తేళ్లూ, మంద్రగబ్బలూ—ఆహా! ఏమి ప్రకృతి సౌందర్యం! అంతా నువ్వే అనుభవించు" అంటూ ట్రాన్స్‌ఫర్ ఆర్డరు చేతికేసి కొట్టింది జయప్రద.

"అలా నిర్లక్ష్యం చెయ్యకు, జయా! కొన్నాళ్ళపాటు ప్రాజెక్టు ఆఫీసులో పని చేద్దాం. ఆఫీసర్ల మెప్పు పొంద వచ్చు. ముందుముందు ప్రమోషన్లకు చాలా మంచిది" అని సుభాషితం వల్లె వేశాడు చంద్రశేఖరరావు.

"వచ్చినా సరే నేను ఆ అల్లి గుడ్లు పెట్టి, పోటికి రాను. చక్కగా ముద్దొచ్చిరా. కుక్కికి తుమ్మెగుకుని రానుకుని కూర్చుని పని చెయ్యి. పొద్దుపోయిన తరవాత ఎప్పుడైనా నిద్ర వస్తే, హాయిగా మంచంవెక్కి కావలించుకుని పడుకోవచ్చు" అని వివరించేసింది జయప్రద.

"అదేమిట్రా, జయుడూ! నువ్వు మరీ ఇలా మహాకాళి రూపం దాలిస్తే ఎలా, చెప్పు! కాస్త వివాదం మానుకొని చూసుకోరా" అని పద్మనాభం అడ్డుపడితే, "మీరు ఊరుకోండి, నాన్నా! మీరు బాత్తిగా ముద్దుగుడి పెంపకం తెలియదు. అసలు మీ మెతకవల్లనే అతను మరీ వెళ్లి నెక్కిపోతున్నాడు" అని కూడించింది.

చంద్రశేఖరరావుకు తప్పలేదు ట్రాన్స్‌ఫరు. గండిపేట పిల్లనూ, గడుగ్గాయి జయనూ వదులుకుని కొండకోనలలోని ప్రాజెక్టు ఆఫీసులో వచ్చి పడ్డాడు. వచ్చే చాకిరీ చేశాడు, చేస్తున్నాడు. ప్రతిఫలం ఏమిటంటే ఇదిగో ఈ పిటీషను, అతని ప్రాణం తోడటానికి!

'ప్రాజెక్టు ఇంజనీరు పుణ్యాన గండం గడిచింది. హమ్మయ్య' అని గట్టిగా ఊపిరి పీల్చుకున్నాడు చంద్రశేఖరరావు.

వారం రోజులు గడిచేలోగా ఊడిపడ్డది మరో పిడుగు! ఆ రోజు ప్రాజెక్టు ఆఫీసులో టపాల్ క్లార్కు కవర్లు విప్పుతూంటే ఒక కవరులోనుంచి ఎర్రని నీళ్లు నేసిన ఖబరు బయటపడ్డది. దానిమీద చీఫ్ ఇంజనీరు స్వంత సీలు వేసి ఉన్నది. వణుక్కుంటూ సీల్డు కవరు పట్టుకెళ్లి ప్రాజెక్టు ఇంజనీరు బల్లమీద పెట్టాడు టపాల్ క్లార్కు.

ఈ పిడుగు ఎవరిమీద పడుతుందోనని ప్రాజెక్టు ఆఫీసులో ఉద్యోగులు ఒకరి ముఖం ఒకరు దీనంగా చూచుకుంటున్నారు.

ప్రాజెక్టు ఇంజనీరు గంభీరంగా కూర్చుని సీల్డు కవరు విప్పాడు. లోపల ఉన్న చిన్న కాగితాన్ని జాగ్రత్తగా తీశాడు. ఒకటికి రెండు సార్లు తాపీగా చదివాడు. కుర్చీలోనుండి లేచి హెడ్ క్లార్కు గదిలోకి వచ్చాడు.

"మిస్టర్ చంద్రశేఖరరావ్! నువ్వు అయిదంతస్తుల మేడమీదనుండి పడిపోయావు. లోపలినైవు, ముఖముఖ్ పరువుమీద" అంటూ షేక్‌హాండ్ ఇచ్చాడు.

ఎలాగెలా మొహం పెట్టి చూస్తూ నిలబడ్డాడు చంద్రశేఖరరావు.

"అలా చూస్తావేం? పెట్టె బెడ్డింగ్గా సర్దుకో, హైదరాబాదు ప్రయాణం అవుదూగాని. మన చీఫ్ ఇంజనీరు ఆఫీసులో ఎక్కిమెట్లు పెండర్లు చూడటానికి ఒక ప్రవరాఖ్యుడు కావాలిట. రాష్ట్రం అంతటా గాలించగా చిక్కింది నువ్వేనట. ధీరియో!" అన్నాడు ప్రాజెక్టు ఇంజనీరు.

ఒక ఎమ్. ఏ. కి కేంద్రంలో కొత్తగా డెప్యూటీ మంత్రి పదవి లభించితే ఎమ్. ఏ. గారి గ్రామం అంతా ఏకమై సన్మానం చేసినట్టుగా ప్రాజెక్టు ఉద్యోగులందరూ కలిసి ఘనంగా టీపార్టీ చేశారు చంద్రశేఖరరావు గౌరవార్థం.

చంద్రశేఖరరావు ఆ రోజునే హైదరాబాదుకు బయలుదేరాడు. రాత్రి తొమ్మిది గంట అయ్యేసరికి వెన్నెల వెలుగులో చార్మినార్ దర్శనం చేసుకున్నాడు. శ్రీమతికి శుభవార్త అందించాలని ఆదుర్దాగా అడుగు పెట్టాడు అత్తవారింట్లో.

ముందు గదిలో పడుకుని నిద్ర రాక మసులుతున్న ముసలాయన అల్లుణ్ణి ఆహ్వానించాడు. "ఒరేయ్, జయుడూ! అబ్బాయి వచ్చాడు" అని కేక వేశాడు.

కళ్ళు నులుముకుని మందం మందంగా అడుగులు వేసుకుంటూ ముందుగదిలోకి వచ్చింది జయప్రద.

హోల్డాలు, సూట్‌కేసు లోపల పెట్టి సీరియస్‌గా మొహం పెట్టాడు చంద్రశేఖరరావు. "మీకు మూడి వ్రయుక్! సర్ప్రయిజ్! చెప్పుకో చూద్దాం" అన్నాడు శ్రీమతి వంక చూస్తూ.